## వరి పైర్లు పరిశీలన



**సైదాపురం, ఆగష్టు 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దేవరవేమూరు గ్రామాల్లో రైతులు వేసిన వరి పైర్లను మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పైర్ల నందు ఆకుముడత పురుగు గమణించడం జరిగిందని, వాటిని నియంత్రించడానికి క్లోరిఫైరిపాస్ 2 మి.లీలు లీటరు నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే పురుగు ఉదృతిని కంట్రోల్ చేయవచ్చని రైతులకు సూచించారు. ఆమె వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.

## తహసిల్దారును కలిసిన బిజెపి మండలాధ్యక్షులు



**చేజర్ల ఆగష్టు 16 ప్రభాతవార్త :** చేజర్ల మండలం తహసిల్దారు ఏవి రమణారావును బిజెపి మండలాధ్యక్షులు గుండాల విజయబాస్కర్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసిల్దారు కు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## భక్తి శ్రద్దలతో వరలక్ష్మీ వ్రత పూజలు



**కలువాయి ఆగష్టు 16 ప్రభాతవార్త :** వరలక్ష్మీ వ్రతం పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలో అమ్మవారి ఆలయాలనందు మహిళలు గ్రామస్తులు భక్తి శ్రద్దలతో వరలక్ష్మీ వ్రతపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని కుల్లూరు గ్రామంలో ఎగువపాళెం నందు వేంచేసియున్న శ్రీమహాలక్ష్మీ అమ్మవారి దేవస్దానం నందు నిర్వాహకుల ఆద్వర్యంలో శ్రావణ మాస వరలక్ష్మీవ్రత పూజా కార్యక్రమాన్ని సామూహికంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి పంచామృతాభిషేకలు, కుంకుమపూజ, సహస్రనామార్చన నిర్వహించగా పెద్దఎత్తున మహిళలు ఈకార్యక్రమంలో పాల్గోన్నారు. మద్యహ్నం దేవస్దానం నందు అన్న ప్రసాత వితరణ నిర్వహించారు. సాయింత్రం అమ్మవారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ శాసన మండలి సభ్యులు మాదాసు గంగాధరం ,నళినమ్మలు ఈకార్యక్రమంలో పాల్గోను అమ్మవారికి సారి సమర్పించారు. ఆలయ మర్యాదలతో సాంప్రదాయ బద్దంగా అర్చకులు తీర్ద ప్రసాదాలు అందజేశారు. ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ధర్మకర్త దర్శి చెంచు వినయ్‌కుమార్, సుజనాలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు, తదితరులు పాల్గోన్నారు.

## జనసేన నేత సిద్దు సేవలు ప్రశంసనీయం



**కావలి, ఆగష్టు 16 ప్రభాతవార్త :** జనసేన నేత యం.వి.సిద్దు చేస్తున్న సేవలు ఎంతైనా ప్రశంసనీయమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం సిద్దు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కావలి బ్రిడ్జి సెంటర్‌లో సిద్దు అభిమానులు 207 మంది యువకులు రక్తదానం చేశారు. పేదలకు అన్నదానం చేశారు. రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పది సంవత్సరాల నుండి కావలి నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు కూడా చేశారన్నారు. డొక్కా సీతమ్మ క్యాంటిన్ పేరు మీద రెండు సంవత్సరాలకు పైగా పేదలకు ఉచితంగా భోజనం అందించడం గొప్ప విశేషమన్నారు. ఎన్నో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి యువతకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కండ్లగుంట మధుబాబునాయుడు, దేవరకొండ శ్రీను, శ్రీధర్‌రెడ్డి, గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, హరినారపరెడ్డి, గంగినేని వెంకటేశ్వర్లు, తిరివీధి ప్రసాద్, మనోహర్ యాదవ్, జనసేన నేతలు తిరుపతిస్వామి, సురేంద్ర, విద్యార్థి నాయకులు విజయ్, చేవూరి నాయబ్, సాయి, మల్లి, హరీష్, చక్రి, విజయ్, కృష్ణ, గణేష్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి అటల్ బిహారీ వాజ్‌పేయి చేసిన సేవలు చిరస్మరణీయం



**కావలి, ఆగష్టు 16 ప్రభాతవార్త :** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలో భారతదేశం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం తెలిపారు. శుక్రవారం బిజెపి కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అటల్‌బిహారీ వాజ్‌పేయి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడారు. బిజెపి అగ్రనేతల్లో వాజ్‌పేయి ఒకరిగా ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు. రెండు సార్లు రాజ్యసభ ఎంపిగా, 9 సార్లు లోక్‌సభ ఎంపిగా ఎన్నికయ్యారన్నారు. మూడు సార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించారన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా అవార్డు లభించిందన్నారు. ఆయన చేసిన సేవలు భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని అందజేసిందన్నారు. వాజ్‌పేయి ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పరుసు వెంకటేశ్వర్లు, మందా కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, కోడూరు మురళీకృష్ణ, సుందరశెట్టి సుజి, తూమాటి తిరుపతిస్వామి, షేక్ మస్తాన్‌బాషా, కటకం మనోజ్‌కుమార్, దేవుళ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీఇంద్రాక్షి అమ్మవారి తిరునాళ్ళ





**మర్రిపాడు, ఆగస్ట్16ప్రభాతవార్త :** మండల ంలోని చుంచులూరులో శుక్రవారం శ్రీ ఇంద్రాక్షిఅమ్మవారి తిరునాళ్ళను వైభవంగా నిర్వహించారు. లక్ష్మీగణపతి హోమం, స్కందమహోమం, శ్రీఇంద్రాక్షి హోమం తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సామూహిక వరలక్ష్మీవ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలందరూ సామూహిక పొంగళ్ళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

## బాలత్రిపురసుందరి ఆలయంలో సామూహిక పూజలు



**సైదాపురం, ఆగష్టు 16, ప్రభాతవార్త :** వరలక్ష్మీ వ్రతం సందర్భంగా సైదాపురంలో ఉన్న బాలత్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానంలో మహిళలు శుక్రవారం సామూహిక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పార్టీకార్యాలయంలా కనిపించలేదు

**జలదంకి, ఆగష్టు16, ప్రభాతవార్తః** జలదంకి మండలం తిమ్మసముద్రంలో కమ్యునిటీహాలు తెలుగుదేశంపార్టీ కార్యాలయంల మార్చారన్న ఆరోపణలపై నిజంలేదని ఇన్‌చార్చ్ ఎంపిడిఒ చంద్రశేఖరి తెలిపారు. గ్రామ కమ్యునిటీహాలు తలుపులు పగులగొట్టి అదికారపార్టీవారు కార్యాలయంగమర్చారన్న కధనంపై శుక్రవారం ఆమె విచారణ చేపట్టినట్లు తెలియజేశారు. తమ విచారణలో ఎక్కడ పార్టీ కార్యాలయంగ కనిపించలేదని అంతేకాకుండ తలుపులు పగులగొట్టారన్నదానిపై స్పష్టతలేదని కేవలం తాళాలు మాత్రమే తీసివున్నాయని చెప్పారు. మూడు కుర్చీలు ఒక మూల వేసివుండడంపై గ్రామస్తులను ఆరాతీశామని దీనిపైకూడ సరైన క్లారిటి రాలేదని ఇన్‌చార్జ్ ఎండిఒ వివరించారు. ఆమె వెంట గ్రామ కార్యదర్శి రాజేష్ వున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ రేస్ లో చల్లా



**ఉదయగిరి, ఆగష్టు 16, ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజ కవర్గంలోని దుత్తలూరు మండలానికి చెందిన చెల్ల ప్రసాద్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గా అన్ని అర్హతులు కలిగి ఉన్నాయని వాల్మీకి సామాజిక వర్గానికి ఆయన సేవలు అవసరమని స్థానికి టిడిపి నాయకులు అన్నారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ను చల్ల ప్రసాద్ కలవడం జరిగిందని తెలిపారు. గత 20 సంవత్సరాలు నుండి తెలుగుదేశం పార్టీకి సేవ చేస్తున్న ఆయన ఆయన సేవలకు గుర్తుగా తెలుగు వాల్మీకి అధ్యక్షుడిగా అధికార ప్రతినిధిగా నియోజకవర్గ వాల్మీకి సాధికార కన్వీనర్ గా వాల్మీకి సంఘం కన్వీనర్ గా రాష్ట్ర ఆర్గనైజేషన్ కమిటీల మెంబర్గా ఉన్నారు. ఇప్పటివరకు నెల్లూరు జిల్లాలో వాల్మీకి సంఘానికి చైర్మన్ వైస్ చైర్మన్ ను నియమించలేదని టిడిపి పార్టీ ఉన్నత పదవులు ఇచ్చి గౌరవిస్తుందని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో వాల్మీకి సామాజికవర్గం ఎక్కువ అని టిడిపి పార్టీ ఆ సామాజిక వర్గానికి పూర్తిస్థాయిలో న్యాయం చేసే దిశగా కార్యచరణ రూపొందిస్తుందని పార్టీ ఆదేశాలకు కట్టుబడి అదినాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో తాను ముందుకెళ్తానని అన్నారు. తన గురించి పూర్తి వివరాలను తెలుసుకున్న పల్ల శ్రీనివాస్ యాదవ్ సానుకూలంగా స్పందించి కచ్చితంగా అవకాశాన్ని కల్పిస్తామని అభయం ఇచ్చారని అన్నారు.

## క్లబ్ ఎన్నికల్లో భారీ మెజరిటితో గెలిచిన పాముల



**ఉదయగిరి, ఆగష్టు 16, ప్రభాతవార్త:** నెల్లూరు క్లబ్ పాలకవర్గ ఎన్నికలకు సంబంధించి ఆగష్టు 15 జరిగిన ఎన్నికల్లో ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య భారీ మెజార్టీతో గెలవడంతో ఆయన సన్నిహితులు ఆనందం వ్యక్తం చేశారు. ఆ సందర్భంగా పాముల రమణయ్య మాట్లాడుతూ పాలకవర్గ ఎన్నికల్లో ఎగ్జిక్యూటీవ్ మెంబర్ గా గెలిపించిన ప్రతి ఒక్కరికి తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సత్కరించారు. తమ ప్యానెల్ లోని సభ్యులు గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ నెల్లూరు క్లబ్ అభ్యున్నతికి తన వంతు తోడ్పాటును అందిస్తానని తన మీద నమ్మకంతో ఇచ్చిన తీర్పును బాధ్యతగా స్వీకరించి రాబోయే కాలంలో మరింత మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు.

## ఘనంగా వరలక్ష్మీవ్రత పూజా కార్యక్రమం



**కోవూరు , ఆగస్టు 16 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి మందిరంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీవ్రతం పర్వదినం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కాంతా చార్యుల ఆధ్వర్య ంలోఅమ్మవారికి ప్రాత:కాలమునే అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పూజా కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా దామోదర ద్వాదశి వరలక్ష్మీ వ్రతం



**బిట్రగుంట, ఆగస్టు 16 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వైభవంగా దామోదర ద్వాదశి వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. ఈ వ్రతానికి ఉభయకర్తలుగా చింతం రమణారెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. వరలక్ష్మీ వ్రతం అనంతరం దేవస్థానంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు హాజరయ్యారు.

## పిహెచ్‌సిలో వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జిలతో నిరసన



**బిట్రగుంట, ఆగస్టు 16 ప్రభాతవార్త :** బోగోలు మండలం కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం పిహెచ్‌సి వైద్యులు, వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. కలకత్తాలో ఇటీవల జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి చంపివేసినందుకు నిరసనగా ఇందుకు కారకులైన దోషులపై కఠిన చర్యలు చేపట్టాలని వారు ఈ ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు జిహారిక, ప్రవీణ్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్ర సహాయకుల్ని తొలగించి ఉపాధి హామీ కార్మికుల పొట్టకొట్టడం తగదు

**బిట్రగుంట, ఆగస్టు 16 ప్రభాతవార్త :** బోగోలు మండలం గామాల్లోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న 17 మంది క్షేత్ర సహాయకులలో 13 మందిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారి చేత బలవంతంగా రాజీనామాలు చేయించి ఉపాధి హామీ పనులు లేక కార్మికులను పస్తులతో పొట్టకొట్టడం సరికాదని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ ఒక ప్రకటనలో విమర్శించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల గ్రామాలలో పనులు లేక కార్మికులు పస్తులతో అలమటిస్తుంటే రాజకీయ కారణాలతో బలవంతంగా క్షేత్ర సహాయకుల్ని ఉద్యోగాల నుండి తొలగించి పనులు చేపట్టకపోవడం దారుణమని తెలిపారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి తొలగించిన క్షేత్ర సహాయకుల్ని విధుల్లోకి తీసుకుని ఉపాధి హామీ పనులు సజావుగా జరిగేలా చూడాలని పస్తులతో అలమటిస్తున్న కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## భక్తిశ్రద్దలతో వరలక్ష్మీ వ్రతాలు

**ఉలవపాడు, ఆగష్టు 16, ప్రభాతవార్త :** శ్రావణమాసం రెండో శుక్రవారం పురష్కరించుకుని మండల కేంద్రంతో పాటు శ్రీ గంగా పార్వతి సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంతో పాటు స్వయంభు వేరు వెంకటేశ్వరాలయంతో పాటు తదితర గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఆలయాల్లో భగవన్నామస్మరణతో మార్మోగాయి. కార్యక్రమంలో ఆలయ అర్చక బృందం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరి పిలుపుతో అన్న క్యాంటీన్‌కు దాతల భారీగా విరాళాలు



**కందుకూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే పిలుపుతో మొదటి రోజే పలువురు దాతలు అన్న క్యాంటీన్ల నిర్వహణకు విరాళాల రూపంలో 2,29,635 రూపాయలు అందించారు. శుక్రవారం అన్న క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం దాతలు అన్న క్యాంటీన్‌కు విరాళాలు ఇవ్వాలని పిలుపునివ్వగా పలువురు దాతలు ముందుకు వచ్చారు. కందుకూరు పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు, సూర్యబార్ అధినేత పిడికిటి వెంకటేశ్వర్లు రూ.55,555 రూపాయలు వరసిద్ది వినాయక ఫైర్ వర్క్స్ యజమాని తానికొండ ప్రవీణ్ 50వేలు, సత్యసాయి జ్యువెలరీ యజమాని కాకుమాని ప్రవీణ్ రూ.25వేలు లింగసముద్రం మండలం యర్రారెడ్డిపాలెం గ్రామ టీడీపీ నాయకుడు రాజవరపు మాలకొండయ్య రూ.25,116, కందుకూరుకు చెందిన కొత్త వెంకటేశ్వర్లు రూ.10,116లు, లైఫ్ స్టైల్ అదినేత కొత్తూరు వెంకట సుధాకర్ రూ.10,116, గుర్రం వెంకటేశ్వర్లు రూ.10వేలు, సుదర్శి శ్యాంప్రసాద్ రూ.10వేలు, షేక్ నజీర్ భాషా రూ.10వేలు,, మోదడుగు లక్ష్మణకుమార్ రూ.5,116, చాకిచెర్ల గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియం మల్లిఖార్జున రూ,5,500, ముచ్చు రామకోటయ్య రూ,5,116, చల్లా చెంచురామయ్య తరపున ఆయన కుమార్తె మీనాక్షి రూ.5వేలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఇంకా కంసాని మయూరి, అనంత రాగయ్య, తుమ్మల వేణుమాధవలు వెయ్యి రూపాయలు చొప్పున విరాళంగా అందజేశారు. వీరందరిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ప్రతి ఒక్క దాతలు ముందుకు రావాలని సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ ఆక్స్‌ఫర్డ్‌లో ఘనంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు



**కందుకూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త :** పట్టణంలోని పామూరు రోడ్డులో బీఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్‌లో శుక్రవారం వరలక్ష్మీ వ్రత వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసంలో జరుపుకునే వేడుక వరలక్ష్మీ వ్రతం. ప్రతి ఇంటికి లక్ష్మీ కటాక్షం, అభివృద్ధి కలగాలని కోరుకుంటూ స్త్రీలు అందరూ ఈ వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు, పాఠశాల డీన్ రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లిఖార్జున, నజీర్, సునీత తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెడ్‌బుక్‌లో వడ్లదొంగలను చేర్చండి

**మనుబోలు, ఆగష్టు 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతిలో ఉన్న రెడ్‌బుక్ నేరగాళ్ళు, అక్రమార్కుల వెన్నులో వణుకు పుడుతుంది. నీతి నిజాయితీ పరులు మాత్రమే ధీమాగా ఇలాంటి చర్యలు తీసుకోగలరు. అలాంటి ధీమా ఉన్న, ధైర్యం ఉన్న వ్యక్తి నారా లోకేష్ రెడ్‌బుక్ రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తుంది. రెడ్ బుక్ పేరెత్తితో అక్రమార్కులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ క్రమంలో గత ప్రభుత్వంలో కొందరు అక్రమార్కులు రెడ్ బుక్ పేరు వినగానే చెమటలు పడుతున్నాయి. ఈరెడ్ బుక్ నారా లోకేష్‌కే పరిమితమా, అన్ని నియోజకవర్గాల్లో, మండలాల్లో రెడ్‌బుక్ ఆచరణలో ఉంటుందా అని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ ప్రయత్నంలో మనుబోలు మండలంలో గత ప్రభుత్వంలో అన్యాయాలు, అక్రమాలకు పాల్పడిన వ్యక్తులను రెడ్‌బుక్‌లో చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వీరిలో ముఖ్యంగా రైతుల నెత్తిన శఠగోపం పెట్టిన పలువురు వడ్ల దళారులు ఉన్నారు. ఈ వడ్ల దొంగల భరతం పట్టాలంటే వీరి పేర్లు రెడ్‌బుక్‌లో నమోదు చేయాల్సిన అవసరం ఉంది. తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమకు న్యాయం జరుగుతుందని మోసపోయిన రైతులు ఎదురు చూశారు. ఎన్నికల ప్రచార సమయంలో తెలుగుదేశం పార్టీకూటమి అభ్యర్థి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దృష్టికి బాధిత రైతులు వడ్లదొంగల అరాచకం గురించి పలు గ్రామాల్లో ఫిర్యాదు చేశారు. మండలంలోని గొట్లపాలెం, వీరంపల్లి, చెర్లోపల్లి, పిడూరు, మరికొన్ని గ్రామాల్లో 2021,2022 సంవత్సరం సుమారు 50 మంది రైతులను వడ్ల దొంగలు దోచేశారు. వీరిలో గురివిందపూడి, కాగితాలపూరుకు చెందిన ఇద్దరు వడ్లదొంగలెవ్వరో మండల ప్రజలు, రైతులకు తెలుసు. వీళ్ళ చేతుల్లో ఎక్కువ ఎస్సీ, ఎస్టీ రైతులే బలి అయ్యారు. వాళ్ళను నమ్మిన ఎస్సీ రైతులు వందల పుట్లు వడ్లు రావాల్సిన డబ్బులు పోగొట్టుకున్నారు. రైతుల దగ్గర సేకరించిన ధాన్యాన్ని అమ్మి ఈ ఇద్దరు దొంగ దళారులు డబ్బును సొమ్ము చేసుకుని మొఖం చాటేసి దర్జాగా తిరుగుతున్నారు. పై గ్రామాల్లో ఎంత మంది రైతులు ఎన్ని పుట్లు వడ్లు ఈ దొంగ దళారులకు తోలిపిక్కలోతు నష్టాలో కూరుకుపోయ్యారో గత ప్రభుత్వంలో పోలీసు స్టేషన్‌లో రిపోర్టు ఉంది. రైతులు కాళ్ల అరిగేలా తిరిగిన గత ప్రభుత్వంలో వీరిపై చర్యలు తీసుకోలేదు. ఈ దొంగ దళారులు వారి పార్టీకి చెందిన వారు కావడంతో రైతులు చేసిన ఫిర్యాదు బుట్టదాఖలైంది. నారా లోకేష్ తీసుకొచ్చిన రెడ్‌బుక్‌లో ఈ దొంగ దళారుల పేర్లు చేర్చి రైతుల దగ్గర సేకరించిన వడ్లు అమ్మి కాజేసిన దళారుల దగ్గర నుంచి సొమ్ములు రైతులకు ఇప్పిస్తే రైతులు జీవితాంతం రుణపడి ఉంటారు. ఇలాంటి అక్రమార్కుల కోసమే రెడ్ బుక్ పెట్టానని కుండబద్దలు కొట్టినట్లు నారా లోకేష్ చెప్పడం అందరికి భాగా నచ్చింది. అపరిచితుడు సినిమాలో గరుడ పురాణం ఏ నేరాలకు, ఏ పాపలకు శిక్షలు విధించాలనే విధంగా గుర్తుకు తెస్తూ నారా లోకేష్ ప్రవేశపెట్టిన రెడ్‌బుక్ దేశంలోనే సంచలనం సృష్టిస్తుంది. రెడ్‌బుక్ అమలు చాలా అవసరం అని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారు.

## అవార్డు అందుకున్న ఎంపీడీఓ విజయకి పంచాయతీ కార్యదర్శులు అభినందనలు



**ఉలవపాడు, ఆగష్టు 16, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకున్న సందర్భంగా ఎంపీడీఓ ఎన్.విజయని పంచాయతీ కార్యదర్శులు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. ఉలవపాడు పంచాయతీ కార్యదర్శి విజయమ్మ, కరేడు కార్యదర్శి భాస్కరరావు, పెద్దపట్టపాలెం కార్యదర్శి మాల కొండయ్య, రామాయపట్నం కార్యదర్శి వంశీకృష్ణ, ఆయా గ్రామాల సెక్రటరీలు ఎంపీడీఓని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది, తోటి అధికారులకు, మీడియాకు ఎంపీడీఓ విజయ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి



**ఉలవపాడు, ఆగష్టు 16, ప్రభాతవార్త :** పారిశుధ్య కార్మికులు సమాజంలో ఒక భాగమని, వారిని గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉలవపాడు పంచాయతీ కార్యదర్శి విజయమ్మ, గ్రామ సర్పంచ్ మానికల నాగలక్ష్మీ అన్నారు. గ్రామ పంచాయతీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం గ్రామంలో వీధులను పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామాభివృద్ధికి తోడ్పడుతూ కరోనా సమయంలో ప్రాణ త్యాగాలు చేసి సేవలు అందించిన పారిశుధ్య కార్మికులను సర్పంచ్‌ల చేతుల మీదుగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.శివకుమార్, కోటేశ్వరరావు, ధనకోటి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, చింతల సింగయ్య, ఎంపీటీసీలు, వార్డు నెంబర్లు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ గౌతులచ్చన్న పలువురికి ఆదర్శప్రాయుడు



**కావలి రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త** సర్దార్ గౌతులచ్చన్న గొప్ప దేశభక్తుడు, స్వాతంత్ర సమరయో ధుడు, పలువురికి ఆదర్శప్రాయుడని కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.శ్రీధర్‌బాబు తెలిపారు. సర్దార్ గౌతులచ్చన్న జయంతి సందర్భంగా కావలి ట్రంకురోడ్డులోని ఆయన విగ్రహానికి శుక్రవారం లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడివో ఎస్.శ్రీధర్‌బాబు పాల్గొని మాట్లాడారు. సర్దార్ గౌతులచ్చన్న జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని యువత దేశ ప్రగతికి తోడ్పడాలని కోరారు. లోక్‌సత్తా ఉద్యమ సంస్థ వ్యవస్థాపక సభ్యులు యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ గౌతులచ్చన్న శ్రీకాకుళంలో జన్మించి శాసనసభ్యులుగా, ప్రతిపక్ష నాయకుడుగా, రైతుల పక్షాన, దళితులకు సామాజిక న్యాయం అందాలని జీవితాంతం కృషి చేసి రాజకీయ వ్యవస్థకు వన్నె తెచ్చిన ఆదర్శప్రాయుడని తెలిపారు. సుబ్బారావు, సుధీర్ పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగవుంటాం



**వరికుంటపాడు, ఆగస్ట్ 16, ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీకోసం కష్టించిన ప్రతి కార్యకర్తకు ప్రతి సమస్యలలో అండగ వుంటామని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంఎల్‌ఏ వ్యక్తిగత కార్యదర్శి కాకర్ల వెంకట్ మండల పార్టీ అధ్యక్షుడు చంద్ర మధుసూదన్‌రావు, జట్‌పిటిసి సభులు రావెళ్ళనాగేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావులు బరోసా అన్నారు. శుక్రవారం మండలంలోని ధర్మవరం గ్రామంలోగురువారంనాడు జరిగిన రెండు వర్గాలమధ్య ఘర్షణపై వారు ఆరాతీసి అండగ వుంటామని ముజ్జే లక్ష్మీనారాయణ వర్గానికి బరోసా కల్పించారుఎంఎల్‌ఏ కాకర్ల సురేష్ సూచనల మేరకు గ్రమంలో జరిగిన గొడవలు అందుకు దారితీసిన పరిణామాలను నేతలు గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులు మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఘర్షణలో గాయపడిన కార్యకర్తలను పరామర్శించారు. ఈసందర్భంగ గ్రామస్తులు తాము ఎన్నో ఏళ్ళగ టిడిపిని నమ్ముకొని వున్నామని తమపై దాడిచేసిన వారిని కఠినంగ శిక్షించాలని నేతలను కోరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీకాంత్‌యాదవ్, నేతలు పోకా మహేష్, తెల్లగొర్ల వెంకటయ్య, గుర్రం గోపి, వెంగళ్‌రావు, జనసేన నేతలు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహాయంతో భోజనశాల నిర్మాణం



వరికుంటపాడు, ఆగస్ట్ 16, ప్రభాతవార్త :మండలంలోని పెద్దిరెడ్డిపల్లె ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో నూతనంగ బోజనశాలను నిర్మించిప్రధానో పాధ్యాయులు చలపతి ఎఎస్ఎమ్‌సి చైర్మన్ నాగం చినరసూల్ దాతలు గుబ్బా ప్రభాకర్‌రావు, గుబ్బా వెంకటసుబ్బా రావులు ప్రారంభించారు. ఈబోజనశాల నిర్మాణానికి గుబ్బా కుటుంబీకులు అధిక మొత్తంలో దాతృత్వం చేశారు. అలాగే పాదర్శి వెంకటరామారావు, గాదంశెట్టి శ్రీనివాసులు దర్శి రమేష్, కనమర్లపూడి సుబ్బారావు, పూనాటి రమణయ్య, నాదెండ్ల రమేష్, షేక్ నిస్సార్ అహమద్, గుబ్బా ప్రకాష్‌రావు, గుబ్బా వెంకటరమణయ్యలు తమ తమ వంతుసాయం చేయడంతో 200మందికిపైగ విద్యార్థులు బోజనంచేసేల భోజనశాలను నిర్మించారు. అలాగే ప్రతి ఏడాది వీరు ఆగస్ట్ 15కు అనేక రకాలుగ సహాయ సహకారాలు అందజేస్తుంటారు. 10వతరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినవారికిసైతం నగదుబహుమతులను అందజేస్తుంటారు. పచ్చవ భూమయ్య విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవాన వివిధ రకాల బహుమతులను స్వీట్లు అందజేసిదాతృత్వాన్ని చాటుకున్నారు. అలాగే పాఠశాలలో త్రాగునీటికోసం ఇబ్బందులు పడుతుండగ ఈవిషయాన్ని గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులునాదెండ్ల రాజేంద్రకు ఉపాధ్యాయులు తెలియజేయడంతో ఆయన స్వంత నిధులతో త్రాగునీటి వసతి కల్పిస్తానని హామీఇచ్చారు. అలాగే షేక్ అబ్దుల్ సత్తార్ వారి తండ్రి నిర్మించిన తరగతి గదికి రంగులు వేయించినారు. ఇలా పాఠశాల అభివృద్ధిలో దాతలు చేస్తున్న సహకారం వెలకట్ట లేనిదని గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అరవ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తప్పనిసరి



**కోవూరు , ఆగస్టు 16 ప్రభాతవార్త :** గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం సమపాళ్లలో తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. కోవూరు మండలం నందలగుంట గిరిజన కాలనీలో శుక్రవారం ఆమె అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతి రోజూ చిన్నారులకు ఆహారం అందించాలన్నారు. అదేవిధంగా ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త వారి వారి కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులు, బాలింతలకు సంబంధించి గృహ సందర్శనలు చేసి వారికి పౌష్టికాహారంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త రుక్మిణి, తదితరులు ఉన్నారు.

## గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలి



కోవూరు , ఆగస్టు 16 ప్రభాతవార్త : ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండి గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకులు గూటూరు శ్రీధర్ నాయుడు అన్నారు. కోవూరు మం డలం గంగవరం గ్రామంలో స్వా తంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వ హించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పెన్నా లెవన్స్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన బహుమతుల ప్రదానం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గంగవరం గ్రామంలో యువత ఇంత పెద్ద ఎత్తున ఈ క్రికెట్ పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడలు దేహదారుఢ్యాన్ని కలిగించడమే కాకుండా మానసిక ఉల్లా సాన్ని కలిగిస్తాయన్నారు. ప్రతి క్రీడాకారుడు సానుకూల దృక్పథంతో ముందుకు సాగితే దేశం అన్ని రంగాల అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. ఇటువంటి క్రీడా పోటీలకు తనవంతు ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నేతలు జానా వెంకటేశ్వర్లు గౌడ్, అజిగంటి శ్రీనివాసులు, బి. శివకుమార్, తలారి బాబు, జి. ప్రసన్నకుమార్ , జి. మధుసూదన్‌రెడ్డి, తదితరులు పలు సూచనలు చేశారు. గత నాలుగు రోజులుగా నిర్వహించిన ఈ పోటీల్లో ప్రథమ స్థానాన్ని పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన పెన్నా లెవన్స్ కైవసం చేసుకోగా.. ద్వితీయ బహుమతిని గంగవరం యూత్, తృతీయ బహుమతిని దామరమడుగు యూత్ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వహకులు కె. అన్వేష్, టి. స్వదీప్, ఏ. ప్రసాద్, షేక్. మస్తాన్, తదితరులు ఉన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి



**కోవూరు , ఆగస్టు 16 ప్రభాతవార్త** : గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేసేందుకు పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని గ్రామ సర్పంచ్ లక్ష్మీనా రాయణ తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో పడుగుపాడు పంచాయతీ పరిధిలో విధి నిర్వహణలో అంకితభావంతో చేస్తున్న ముగ్గురు పారిశుధ్య కార్మి కులను ఈ సందర్భంగా ఎంపిక చేశారు. వారికి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలతో సత్క రించి సన్మానం చేశారు. పి. రమణయ్య, ఎం. పోల య్య, పి. పాపయ్యతో పాటు పంచాయతీ కార్యదర్శి హజరత్‌బాబు, నేతలు మహేష్‌రెడ్డి, రమేష్ యాదవ్, మసూద్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## ఆధార్ కార్డులపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు , ఆగస్టు 16 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఇప్పటివరకు ఆధార్ కార్డు లేని గిరిజనులను గుర్తించడం జరిగిందని, అందులో 114 మందికి ఆధార్ కార్డు కల్పించాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో ఈవోపీఆర్డీతో కలిసి దీనిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులకు వారి వారి పంచాయతీల్లో ఎంతమంది గిరిజనులకు ఆధార్ కార్డులు లేవో వాటి సమాచారం పంపడం జరిగిందన్నారు. అటువంటి వారికి త్వరితగతిన ఆధార్ కార్డులు అందించేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, తదితరులు ఉన్నారు.

## రైతుల్లో మరింత అవగాహన పెంచాలి



**కోవూరు , ఆగస్టు 16 ప్రభాతవార్త :** గ్రామాల్లో పనిచేస్తున్న పశు సంవర్ధక శాఖ సహాయకులు వారి వారి పరిధిలోని పాడి రైతుల్లో మరింత అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో శుక్రవారం పశు సహాయకులకు పాడి పశువులకు సంబంధించిన పలు విషయాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా కృత్రిమ గర్భధారణపై రైతుల్లో అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. మేలుజాతి పశువుల ఉత్పత్తి ద్వారా పాడి రైతుల ఆదాయం ఘననీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా పాడి రైతులకు ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా అందిస్తున్న పథకాలపై పాడి రైతులకు అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు , విడవలూరు మండలాలకు సంబంధించిన పశు సహాయకులు ఉన్నారు.

## నిమ్మలో వేరు కుళ్ళు తెగులు నివారణపై రైతులకు సూచనలు



**గిలకపాడు(రాపూరు), ఆగష్టు16ప్రభాతవార్త** నిమ్మ పంటలో వేరు కుళ్ళు తెగులు నివారణకు తీసుకోవలసిన చర్యలపై రైతులకు రాపూరు మండల వ్యవసాయాధికారి సోమసుందర్ పలు సూచనలు చేశారు. శుక్రవారం మండలంలోని గిలకపాడు గ్రామంలో మన్నెం పెంచల ధర్మారెడ్డితోటలో నిమ్మను పరిశీలించిన ఆయన అక్కడ నిమ్మకు వున్న వేరు కుళ్ళు తెగులు గుర్తించి వాటి నివారణకు 1 కెజీ ట్రైకోడర్మా విరిడికి 90 కేజిల పేడ ఎరువు, 10 కెజి వేప పిండిని కలిపి నీటిలో వారం రోజులు నానపెట్టాలన్నారు. ఇందువల్ల ఎరువు పూన బూజు ఏర్పడిన వెంటనే దానిని నిమ్మ చెట్లకు వేయడం ద్వారా వేరు కుళ్ల తెగులు నివారంచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు రైతులు వున్నారు.

## దూప దీప నైవేద్యం పథకము మంజూరు చేయాలని అనంకు వీనతి



**వెంకటాచలం ఆగస్టు 16 ప్రభాతవార్త** దేవాలయాలు పరిరక్షణ సేవా సమితి అధ్యక్షులు ఆరుమాళ్ల మురళీ ఆధ్వర్యంలో తిరుపతి, అన్న మయ్య, నెల్లూరు, చిత్తూ రు, జిల్లాలు నుం చి వచ్చిన పూజరులతో వెంకయ్య నాయదు ఆధ్వర్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అనం రామ నారయణరెడ్డికి దూప దీప నైవేద్యము మంజూరుచేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడుతో చర్చించి పథకం మంజూరుకు కృషి చేస్తామని మంత్రి అనం హామీ ఇచ్చారు.

## సర్దార్ గౌతులచ్చన్న 115వ జయంతి



**కావలి రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త** సర్దార్ గౌతులచ్చన్న 115వ జయంతి సందర్భంగా కావలి పట్టణంలోని టిటిడి కళ్యాణమండపం ఎదురుగా వున్న ఆయన విగ్రహానికి శుక్రవారం గౌడ కులస్తులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ సర్దార్ గౌతులచ్చన్న, మీ ఆశయాలు కొనసాగిస్తామంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు బండ్ల తిరుపతిగౌడ్, ఉప్పాల ప్రసాద్‌గౌడ్, ఉప్పాల శ్రీనివాసులు గౌడ్, తుళ్ళూరు శ్రీనివాసులు గౌడ్, సందు భరత్‌కుమార్ గౌడ్, ఉప్పాల సుధాకర్‌గౌడ్, ఉప్పాల శ్రీనివాసులు గౌడ్, గౌడ సంఘం నేతలు పాల్గొని సర్దార్ గౌతులచ్చన్న సేవలు కొనియాడారు.

## మహిళా సాధికారతకు ఉద్యమించాలి



**కావలి రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త** మారుతున్న సామాజిక పరిస్థితులతో మహిళలకు స్వయం ఉపాధి కల్పించి మహిళా సాధికారత కోసం కృషి చేయడం అభినందనీయమని హైదరాబాద్‌కు చెందిన మహిళా జర్నలిస్ట్, కావలి మాజీ మండలాధ్యక్షురాలు వాకా మంజులారెడ్డి తెలిపారు. కావలి పట్టణం 39వ వార్డులోని శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని శుక్రవారం మంజులారెడ్డి సందర్శించి నిర్వాహకురాలు పొన్నగంటి మాధవిని అభినందించారు. ఈ సందర్భంగా వాకా మంజులారెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎంతో మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వడమే కాకుండా పలు సంస్థలు, దాతల సౌజన్యంతో శిక్షణ పొందిన వారికి కుట్టు మిషన్లు కూడా అందజేయడం విశేషమని తెలిపారు. ఉచితంగా ఇచ్చేదానికంటే ఏదో ఒక నైపుణ్యత కల్పించడం వల్ల ప్రయోజనం వుంటుందని పొన్నగంటి మాధవి నిరూపించిందన్నారు. మాధవి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న మహిళలు కుట్టిన దుస్తులను మంజులకు చూపించారు. ఇలాంటి మహిళా సంక్షేమ వేదికకు ప్రభుత్వం కూడా అండగా నిలవాలని మాధవి చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం పొన్నగంటి మాధవి ఆధ్వర్యంలో మంజులారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కమల్‌కుమార్, వెంకట్రావు, హమీద, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి



ఉలవపాడు, ఆగస్టు 16, ప్రభాతవార్త పారిశుధ్య కార్మికులు సమాజంలో ఒక భాగమని, వారిని గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉలవపాడు పంచాయతీ కార్యదర్శి విజయమ్మ, గ్రామ సర్పంచ్ మానికల నాగలక్ష్మీ అన్నారు. గ్రామ పంచాయతీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం గ్రామంలో వీధులను పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామాభివృద్ధికి తోడ్పడుతూ కరోనా సమయంలో ప్రాణ త్యాగాలు చేసి సేవలు అందించిన పారిశుధ్య కార్మికులను సర్పంచ్‌ల చేతుల మీదుగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆర్.శివకుమార్, కోటేశ్వరరావు, ధనకోటి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, చింతల సింగయ్య, ఎంపీటీసీలు, వార్డు నెంబర్లు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గూడ్సు రైలు కింద పడి వృద్ధుడు ఆత్మహత్య



బిట్రగుంట, ఆగస్టు 16 ప్రభాతవార్త కావలి-బిట్రగుంట రైల్వే స్టేషన్ల మధ్య గూడ్సు రైలు కింద పడి గురువారం వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు వద్ద స్టీల్ స్టిక్ వుందని రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు తెలుపు రంగు చొక్కా, పంచా, టవల్ ధరించి వున్నాడని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కావలి రైల్వే పోలీస్ ఎస్ఐ తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు కావలి రైల్వే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## 18న కోవూరులో చెస్ పోటీలు

బుచ్చి ఆగష్టు 16 ప్రభాతవార్త కోవూరులోని శ్రీచైతన్య స్కూల్‌లో ఈనెల 18న ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ సహకారంతో పీపుల్ ఆఫ్ చెస్ ఆధ్వర్యంలో చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 30 వేల రూపాయాల వరకు నగదు బహుమతులుంటాయని వారు చెప్పారు. ఈపోటీలలో పాల్గోనేందుకు ఎటువంటి వయో పరిమితి లేదని వారు తెలిపారు. పూర్తి వివరాలకోసం 7032159101 నెంబరును సంప్రదించాలని వారు కోరారు.

## పల్లంరెడ్డి శ్రీధర్ రెడ్డి గృహప్రవేశానికి హాజరైన సోమిరెడ్డి



**ముత్తుకూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త** సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముత్తుకూరు మండలంలోని పంటపాలెం పంచాయితీలోని టిడిపి నాయకులు పల్లంరెడ్డి శ్రీధర్ రెడ్డి గృహప్రవేశానికి శుక్రవారం హాజరయ్యారు. మండల టిడిపి అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికారు. గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వేద పండితులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆశీర్వదించారు. మండల పార్టీ అధ్యక్షులు తమ కుటుంబ సభ్యులను దగ్గరుండి పరిచయం చేశారు. ఈ సంవత్సరం ఈ గృహ ప్రవేశ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు మునిరెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, శ్యాం ప్రసాద్ రెడ్డి శేఖర్ రెడ్డి, దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి, దువ్వూరు రవికుమార్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, దువ్వూరు తేజ రెడ్డి, కోదండరామిరెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, దండు శ్రీనివాసులు, స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం



వంట్రిపాడు, ఆగస్ట్ 16 ప్రభాతవార్త: మండలంలోని చుంచులూరులో ఇంద్రాక్షిఅమ్మవారి తిరునాళ సందర్భంగా రిమ్స్ హాస్పెటల్ కడపవారి ఆధ్వర్యంలో స్వచ్చంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో గ్రామానికి చెందిన యువత ఎంతో ఉత్సాహంగా సామాజికబాధ్యతతో రక్తదానం చేశారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన రిమ్స్ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేంద్ర మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయం ప్రపంచంలో ఇంతవరకు ఎక్కడా కనుగొనలేదని, రక్తదానం ద్వారా మాత్రమే రక్తాన్ని సేకరించి అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడగలమన్నారు. గ్రామానికి చెందిన 46మంది స్వచ్చందంగా రక్తదానం చేశారు.

## వైద్యురాలిపై అత్యాచార ఘటనలో నిందితుల్ని శిక్షించాలి



వేపినాపి(రాపూరు), ఆగష్టు16ప్రభాతవార్త ఈ నెల 9వ తారిఖున కలకత్తాలోని ఆర్. జి.కె.ఎ.ఆర్ వైద్య కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటనలో నిందితుల్ని కఠినంగా శిక్షించాలని రాపూరు మండలం వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు , వైద్య సిబ్బంది శుక్ర వారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలి పారు. ఎపిపిహెచ్‌సిడిఎ ఆధ్వర్యంలోఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదర్బంగా యూనియన్ నాయకులు డాక్టర్ వి.వి. సూర్య ధర్మేంద్రమాట్లాడుతూ నైట్ డ్యూటీలో వున్న జూనియర్ వైద్యురాలిపై మానవ విలువలు కోల్పేయేలా అత్యాచార ఘటనదురదృష్టకరమన్నారు. ఇటువంటి అఘాయిత్యానికి పాల్పడిన నిందితుల్ని త్వరితగతిన పట్టుకోని కఠినమైనశిక్షలు విధించే విధంగా చర్చలు తీసుకోవాలన్నారు. ముందు,ముందు ఇటువంటి ఘటనలు పునారావృత్తం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో పనిచేస్తున్న వైద్యులకు,వైద్యసిబ్బందికి రక్షణ కల్పించాలని ఆయన కోరారు. ఈ నిరసలో వైద్యాధికారి డాక్టర్ ప్రమీలా రాజకుమారి,ఇతర వైద్య సిబ్బంది వున్నారు.

## ఇల్లుకాలిపోయిన వృద్దురాలికి పుట్టా ఆర్దిక సహాయం



**బుచ్చి ఆగష్టు16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని నాగమాంబాపురంలో ఒ వృద్దురాలి పూరిల్లు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్టుసర్క్యూట్‌తో దగ్ధం అయిపోయింది. ఈ సంఘటనతో షేక్, బేబమ్మ అనే వృద్దురాలు కట్టుబట్టలతో రోడ్డున పడింది. ఈవిషయం తెలుసుకున్న జొన్నవాడ దేవస్ధానం మాజీ ట్రస్టు బోర్డు మెంబర్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు సంఘటనా స్దలానికి వెళ్ళి పరిశీలించి ఆవృద్దురాలికి తన సొంత నగదు పది వేల రూపాయాలు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా ఇల్లుకట్టించేందుకు కృషి చేస్తామని హామి ఇచ్చారు. టిడిపి గ్రామ అధ్యక్షులు గిరి, ఉపసర్పంచ్ సందానిభాషా, మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణమ్మ, ఎస్‌కె అహ్మద్‌భాషా, తదితరులు పాల్గోన్నారు.

## జనసేన పార్టీ సభ్యత్వ నమోదు విజయోత్సవ వేడుకలు




**అనుమసముద్రంపేట, ఆగస్ట్16ప్రభాతవార్త:** ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేనపార్టీ జిల్లా కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలను , జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జాతీయ మీడియ ప్రతినిధి , కాంప్లిక్ట్‌మేనేజ్‌మెంట్ హెడ్, నెల్లూరుజిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్‌కుమారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు చేసిన వారికి సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంగులో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గ ఏఎస్‌పేట మండల జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్బర్‌బాషా, వేములపాటి అజయ్‌కుమార్‌ను సత్కరించి పార్టీ క్రియాశీలక సభ్యత్వ ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఏఎస్‌పేట జనసేన మండల నాయకులు భానుచంద్రారెడ్డి, ఆబిద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

## వింజపరమేశ్వరి ఆలయంలో వరలక్ష్మీవ్రతం



**వింజమూరు, ఆగస్ట్16ప్రభాతవార్త:** మహిళలు అత్యంత భక్తిశ్రద్దలతో ఆచరించే వరలక్ష్మీవ్రతం శుక్రవారం వింజపరమేశ్వరి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రద్ధాభక్తులతో అమ్మవారిని పూజించి కటాక్షం పొందారు. లక్ష్మీదేవికి ప్రీతిపాత్రమైన వింజపరమేశ్వరి అమ్మవారిని భక్తులు కొనియాడారు. అనంతరం అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేయించారు. భక్తులు అమ్మవారిని తమ భుజాలపై మోస్తూ అమ్మవారి నామస్మరణలు చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో జెండాదిమ్మె ఏర్పాటు



**వింజమూరు, ఆగస్ట్ 16ప్రభాతవార్త:** మండలం శంఖవరం ప్రాథమిక పాఠశాలలో జెండాదిమ్మెలను దాతలు ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన భూ మిరెడ్డి నర్సింహారెడ్డి, పెంచలరెడ్డి , భక్తవత్సలరెడ్డిలు తమ సొంత నిధులు వెచ్చించి జెండా దిమ్మెను ఏర్పాటు చేశారు. 78వ స్వతంత్ర్య దినో త్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ తాటిబోయిన మాల్యాద్రి , వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

## దగదర్తి పిహెచ్‌సి డాక్టర్ అఖిలకు ఉత్తమ డాక్టర్ అవార్డు



**దగదర్తి, ఆగస్టు 16 ప్రభాతవార్త** దగదర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ అఖిలకు ఉత్తమ డాక్టర్ అవార్డు లభించింది. కావలిలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో డాక్టర్ అఖిలకు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఉత్తమ డాక్టర్ అవార్డు అందజేసి అభినందించారు. దగదర్తి మండల ప్రజలకు వైద్య సేవలందించినందుకు గాను ఆమెకు ఈ అవార్డు లభించింది. డాక్టర్ అఖిలకు అవార్డు రావడం ఎంతో సంతోషంగా వుందని వైద్య సిబ్బంది తెలిపారు. అంతేకాకుండా ప్రజలు డాక్టర్ అఖిలను అభినందించారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో లక్ష్మీదేవికి లక్ష కుంకుమార్చన పూజలు



**కావలి రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రాజువారిచింతలపాళెం వద్ద వున్న శ్రీశ్రీశ్రీ విజయదుర్గ ఆస్థాన పీఠం నందు శిల్పి, వాస్తు సిద్ధాంతి, శాశ్విత ధర్మకర్త పత్రి వీరబ్రహ్మయ్య స్వామి ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా లక్ష్మీదేవికి లక్ష కుంకుమార్చన పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ పూజలలో దాదాపు 5 వేల మందికి పై చిలుకు ముత్తైదువులు బంగారు యంత్రం మీద లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. పూజలు అనంతరం భక్తులకు అమ్మవారి పసుపు, కుంకుమ, పూలు, గాజులు అందజేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ఆలయ ఛైర్మన్ వేముల చెన్నకేశవనాయుడులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ శాశ్విత ధర్మకర్త పత్రి వీరబ్రహ్మయ్యస్వామి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పత్రి వీరబ్రహ్మయ్య స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ వేముల చెన్నకేశవనాయుడుల సహాయ సహకారంతో గత 20 సంవత్సరాల నుండి అమ్మ వారి ఆలయాన్ని అంచలంచెలుగా అభివృద్ధి చేస్తూ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ ఆలయానికి ఛైర్మన్‌గా వేముల చెన్నకేశవనాయుడుని కమిటీ సభ్యులు 2021 సంవత్సరంలో ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ పూజా కార్యక్రమానికి చుట్టుపక్కల నాలుగైదు జిల్లాల నుండి భక్తులు రావడం జరిగిందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాలలో పాల్గొనడం చాలా సంతోషంగా వుందన్నారు. నాకు ఎంతో ఇష్టమైన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా వుందని తెలిపారు. విజయవాడ కనకదుర్గమ్మ తల్లి రూపం లాగా రాజువారిచింతలపాళెంలోని విజయదుర్గ ఆస్థాన పీఠం నందు కనకదుర్గమ్మ తల్లి రూపం వుంటుందని, అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరికి వుండి సుఖసంతోషాలతో వుండాలని కోరారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నారాయణ వైద్యులు, వైద్య విద్యార్థుల ర్యాలీ







**నెల్లూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త** కోల్‌కత్తాలోని ఆర్‌జీకర్ మెడికలన కళాశాలలో డ్యూటీలో ఉన్న మహిళా ట్రైనీ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్యను నిరసిస్తూ శుక్రవారం నగరంలోని నారాయణ మెడికల్ కళాశాల వైద్యులు, వైద్య విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుండి వడ్డిపాలెం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మహిళా డాక్టర్‌పై అత్యాచారంతో పాటు హత్య అనేది అత్యంత దారుణమన్నారు. ఈ ఘటనకు నిరసన తెలిపిన డాక్టర్లపై సైతం దాడులు చేయడం సిగ్గు చేటన్నారు. ప్రజలకు సేవ చేసే డాక్టర్లపై ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత భారత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇంత వరకు పూర్తి స్థాయిలో దోషులను గుర్తించకపోవడం అక్కడి ప్రభుత్వ వైఫల్యమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని దోషులను సత్వరమే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ విద్యార్థులు పాల్గొని వైద్యులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఏజీఎం ఏసీ శేఖర్‌రెడ్డి, నారాయణ మెడికల్ డెంటల్, ఫిజియోథెరపి, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, డాక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు , ఆగస్టు 16 ప్రభాతవార్త** : కోవూరు పంచాయతీ పరిధిలోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీవ్రతం పర్వదినం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మనోహర్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రాత:కాల మునే అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మహిళలు పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు శేఖర్‌స్వామి, భక్తులు ఉన్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు , ఆగస్టు 16 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో గత మూడు రోజులుగా షిరిడీ సాయి మందిర నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో రుత్వికులు చేపట్టారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమానికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరాన్ని ఇంత ఆకర్షనీయంగా తీర్చిదిద్దిన ఆలయ నిర్మాణ దాతలు ఏ. నవీన్‌రెడ్డి, మృదుల, ప్రేమ్ చరణ్‌రెడ్డి, దీప దంపతులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖా మంత్రి ఆనంతో మున్సిపల్ మంత్రి పొంగూరు బేటి



**నెల్లూరు, ఆగష్టు16ప్రభావార్త. వైద్యం** రాష్ట దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో శుక్రవారం రాష్ట మున్సిపల్ శాఖా మంత్రిడాక్టర్ పొంగూరు నారాయణ మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. నెల్లూరు నగరంలోని సంతపేటలో వున్న ఆనం నివాసంలో ఆయన్ని మంత్రి పొంగూరు నారాయణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగాఇద్దరు మంత్రులు రాష్ట ,జిల్లా అభివృద్ధికి సంబందించిన పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. వీరి వెంటనెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్,టీడిపి రాష్ట ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,నారాయణా విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయ బాస్కర రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్‌పీటీసి విజేతా రెడ్డి, నాయకులు కప్పిర శ్రీనివాసులు, తదితరులున్నారు.

## కోనలో ఆధిలక్ష్మీ ఆలయవ వద్ద భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వత్రం





**పెంచలకోన(రాపూరు), ఆగష్టు16ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి పట్ట మహిషి శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారి సన్నిదిలో రెండవ శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం భక్తి శ్రద్దలతో శాస్రోక్తంగా నిర్వహించారు.ఇందులో బాగంగా ఉదయం 5 గంటలకు అమ్మవారికి అభిషేకం, 6 గం టలకు ప్రత్యేక పూష్పాలంకరణ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి నందనవనం నందు వున్న మండపంలో అమ్మవారిని పలు రకాలైన పుష్పాలతో శోబాయమానంగా అలంకరించారు. అనంతరం వేద పండితుల వేదమంత్రోఛ్చరణల మద్య పెద్ద ఎత్తున భక్తులు సామూహిక వరలక్ష్మీ వ్రతం ఆచరించారు. అనంతరం అమ్మవారికి ప్రాకారోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన బోజన వసతి ఏర్పాట్లును ఆలయ ఉప కమీషనర్ కె.విజయ సాగర్ బాబు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజ స్వామి, వేదపండితులు ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ, దేవాస్థానం ఎఇ వినోద్, ఇతర సిబ్బంది, పెద్ద ఎత్తున భక్తులు పాల్గోన్నారు.

## మహాలక్ష్మీ దేవికి పంచామృతాభిషేకం



**రావూరు, ఆగష్టు 16 ప్ర బాత వార్త** మండల కేంద్రమైన రాపూరు పంచాయితీలోని మసీదుపేట గ్రామంలో వున్న మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో రెండవ శ్రావణ శుక్రవారం సంద ర్భంగా అమ్మవారికి పంచామృతాబి. షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారికివివిద రకాలైన పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో పాటు పంచామృతాలైన పాలు, పేరుగు, నెయ్యి, తేనే, పంచదారలతోఅమ్మవారికి అబిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పలు రకాలైన పుష్పాలతో శోభాయమకృతంగాఆలంకారం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కామిశెట్టి నరేంద్ర కుటుంబసభ్యులు వ్యవహరించారు.

## అన్న క్యాంటిన్‌కు లక్ష రూపాయలు విరాళం అందజేసిన ఇవిఎస్ కుటుంబం



**కావలి, ఆగస్టు 16 ప్రభాతవార్త** కావలి అన్న క్యాంటిన్‌లో పేదలకు ఆహారం అందించేందుకు అభయం ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యిలింద్ర వెంకటేశ్వర్లు(ఇవిఎస్), ఆయన సతీమణి శ్రీవాణి, కుమారుడు వంశీకృష్ణలు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. శుక్రవారం కావలి అన్న క్యాంటిన్‌ను ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి లక్ష రూపాయల విరాళం చెక్కును అందజేశారు. అందరి ప్రశంసలు అందుకున్నారు. కావలి పట్టణంలో అతి చిన్న వయసులో అంతిమ రథయాత్ర, అన్నంబండి, రక్తదాన శిబిరాలు, అనాథల అంతిమయాత్ర కార్యక్రమాలు చేపట్టి ఇవి ఎస్ కావలి ప్రజల మన్ననలు పొందారని ఎమ్మెల్యే దగుమాటి కొనియాడారు. ఎవరు చేయలేని సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న అభయం ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ యిలింద్ర వెంకటేశ్వర్లు(ఇవిఎస్) అన్న క్యాంటిన్‌కు లక్ష రూపాయలు విరాళం అందజేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఇవిఎస్ సేవలు నిరంతరం కొనసాగాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.కె.శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యురాలు అత్యాచారం, హత్యకు నిరసనగా 24 గంటల పాటు వైద్య సేవలు బంద్




**కావలి, ఆగస్టు 16 ప్రభాతవార్త** కొల్‌కత్తాలో జరిగిన వైద్యురాలు అత్యాచారం, హత్యకు నిరసనగా కావలిలో 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు కావలి ఐయంఎ అధ్యక్షులు, ఏరియా వైద్యశాల మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు తెలిపారు. కావలి లైఫ్ కేర్ వైద్యశాలలో శుక్రవారం వైద్యులు నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కామంచి సుబ్బారావు, ఐయంఎ గౌరవ సలహాదారుడు డాక్టర్ బెజవాడ రవికుమార్‌లు మాట్లాడారు. శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు 24 గంటల పాటు కావలిలో వైద్య సేవలు నిలిపివేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. పట్టణంలోని అన్ని ప్రైవేట్ వైద్యశాలలో అత్యవసర సేవలు మినహాయించి వైద్య సేవలు, శస్త్ర చికిత్సలు పూర్తి స్థాయిలో నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. కొల్‌కత్తాలో ఆర్‌జీకర్ ప్రభుత్వ కళాశాల హాస్పిటల్‌లో ఆగస్టు 9వ తేది రాత్రి డ్యూటీలో వున్న మహిళా వైద్యురాలిపై అమానుషంగా సామూహిక అత్యాచారం చేసి పాశవికంగా హత్య చేశారన్నారు. ఈ కేసులో సత్వర న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రౌడీమూకల దాడులను నిరసిస్తూ జాతీయ ఐయంఎ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐయంఎ శాఖలు 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేయాలని తీర్మానించడం జరిగిందన్నారు. అందులో భాగంగా కావలిలో వైద్య సేవలు నిలిపివేస్తున్నామన్నారు. ఈ సంఘటనకు సంబంధించి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి సిబిఐ ఆధ్వర్యంలో త్వరితగతిన నేరపరిశోధన చేయాలన్నారు. నేరానికి పాల్పడిన వారిపై కఠిన శిక్షలు వేయాలన్నారు. వైద్యశాలలో డ్యూటీలో వున్న వైద్యులకు, వైద్య సిబ్బందికి తగిన రక్షణ కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక రక్షణ చట్టాలు కేంద్ర స్థాయిలో తీసుకురావాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వున్న వైద్య సిబ్బంది రక్షణ చట్టాన్ని సవరించి కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన తర్వాత ప్రభుత్వాలు తీసుకునే చర్యల్ని బట్టి కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని, తమ డిమాండ్లు సాధించేంత వరకు ఈ ఉద్యమాన్ని ఆపేది లేదని తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. అవసరమైతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వృత్తి నిర్వహణలో రక్షణ కల్పించమని అడుగుతున్న తమ న్యాయమైన డిమాండ్లకు ప్రజలు, ప్రజాసంఘాలు, అన్ని రాజకీయ పక్షాలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐయంఎ కార్యదర్శి డాక్టర్ వి.గోపాల్, ట్రజరర్ డాక్టర్ పి.శివప్రసాద్, ఐయంఎ డాక్టర్లు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత వాతావరణంలో హైవే గ్రీన్ సిటీ



**నెల్లూరు రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** నెల్లూరు నగర పరిసర ప్రాంతాల్లో విజయవంతమైన ప్రాజెక్టులను పూర్తి చేసి వినియోగదారుల మనలను పొందిన స్కంద డెవలపర్స్ శుక్రవారం నెల్లూరు పరిధిలో అమర్చల లక్ష్మీ నరసింహ హైవే గ్రీన్ సిటీ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గూడూరు ఋషి కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాలుష్య రహిత వాతావరణంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా మంచినీటి వసతి, వాస్తు, విద్యుత్, తారు రోడ్డు, సెక్యూరిటీ సిసి కెమెరాస్ పరిరక్షణ వెంచర్ చుట్టూ కాంపౌండ్ వాల్, డ్రైనేజ్ సిస్టం, సకల సౌకర్యాలతో మీ ముందుకు తీసుకొచ్చామని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సునీల్ చౌదరి, ప్రసాద్ గుప్తా, అస్సలామ్, వసంత రెడ్డి, నరసింహుల నాయుడు, వేణు నాయుడు, జలదంకి సుధాకర్, మాతంగి కృష్ణ, శంషుద్దీన్, మొగరాల సురేష్ జీవీఎం చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## యువత సమాజానికి సేవ చేయడం ఎంతైనా అభినందనీయం



**కావలి, ఆగస్టు 16 ప్రభాతవార్త** యువత సమాజానికి సేవ చేయడం ఎంతైనా అభినందనీయమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కావలి టీచర్స్ కాలనీలోని పులిమిరెడ్డి పంక్షన్ హాలులో సేవియర్స్ 7వ ఆవిర్భావ దినోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. సేవియర్స్‌లో వుండే యువతకు, బయట వుండే యువతకు చాలా తేడా వుందన్నారు. సేవియర్స్‌లోని యువత సమాజ సేవకు నడుంబిగించడం ఎంతైనా అభినందనీయమన్నారు. సమాజ సేవతో పాటు చదువును నిర్లక్ష్యం చేయవద్దన్నారు. కెరీర్ మీద కూడా దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం మీరు చేస్తున్న సామాజిక సేవ చివరి వరకు కొనసాగించాలన్నారు. గత ఏడు సంవత్సరాలుగా కావలి పట్టణ, పరిసర ప్రాంతాలలో వివిధ సామాజిక సేవలు చేస్తున్న సేవియర్స్ వాలెంటరీ ఆర్గనైజేషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఐయంఎ గౌరవ సలహాదారుడు, ఏరియా వైద్యశాల అడ్వయిజరీ కమిటీ సభ్యుడు డాక్టర్ బెజవాడ రవికుమార్, టిడిపి లీగల్ సెల్ కావలి నియోజకవర్గ అధ్యక్షుడు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, అభయం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఇవిఎస్, నూనె మోహన్, జనసేన నేత యం.వి.సిద్దు, దామిశెట్టి సుధీర్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పలువురికి మెమోంటోలు అందజేశారు.

## అన్న క్యాంటీన్ ప్రారంభించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త** నియోజకవర్గ పరిధిలోని 32వ డివిజన్ డైకస్ రోడ్డు సెంటర్ నందు అన్న క్యాంటీన్‌ను టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి మన్నెం పెంచల నాయుడు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నేడు నెరవేర్చిన కూటమి ప్రభుత్వం, 2014 నుండి 2019 వరకు టిడిపి ప్రభుత్వంలో నిరుపేదలకు అన్నం పెట్టే విధంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. అయితే వైసిపి ప్రభుత్వం నిరుపేదలను సైతం కక్షపూరిత ధోరణిలో అన్న క్యాంటీన్లను మూసివేసిందని అన్నారు. నిరుపేదలందరికీ, వివిధ ప్రాంతాల నుండి నెల్లూరు నగరానికి వచ్చే ప్రజలందరికీ ఐదు రూపాయిలకే నాణ్యమైన ఆహారాన్ని అందించే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చేసినందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి ముందుకు సాగుతోంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రజలకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటికి నుండి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. భవిష్యత్తులో ఇంకా అనేక అభివృద్ధి, సంక్షేమం అందించే దిశగా పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు జలదంకి సుధాకర్, మాన్నేపల్లి రఘు, 28వ డివిజన్ కార్పొరేటర్ చెక్క అహల్య, శైలేంద్ర బాబు, తోట సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖామంత్రిని కలిసిన చల్లా



**వింజమూరు, ఆగస్ట్ 16ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణరెడ్డిని జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ , వింజ మూరు మండల ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్ బాషా, నరేంద్ర, మహేంద్రలునెల్లూరులోని ఆనం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈసందర్భంగా వారు నియోజకవర్గాల ఆలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## సివిల్‌సప్లయ్ స్టాక్ పాయింట్ పరిశీలించిన తహసిల్దారు



**బుచ్చి ఆగష్టు 16 ప్రభా తవార్త** బుచ్చిరెడ్డిపాళెం మం డలం తాహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు పౌరసరఫరాల శాఖ గోడౌన్‌ను పరిశీలించారు. గోడౌన్ నుండి ఎన్ని మండలాలకు సరుకులు వెళుతున్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టాకును రిజిష్టర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## వికసిత్ ఆంధ్రా 2047 సాధనే లక్ష్యం



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త** : జిల్లాలోని ప్రతి ప్రభుత్వ శాఖలో రాబోయే ఐదేళ్లలో 15 శాతం వృద్ధి రేటు సాధించడానికి అధికారులందరూ ప్రత్యేక కార్యాచరణతో సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో వికసిత్ ఆంధ్రా 2047 ప్లాన్ అమలుపై జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన వికసిత్ ఆంధ్రా 2047 సాధనే లక్ష్యంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు అధికారులు సమిష్టిగా పనిచేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పరిశ్రమలు అనుబంధ రంగాలు, సేవా రంగాల్లో వృద్ధిరేటు సాధించడానికి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. 2024 నాటికి పర్ కాపిటా ఇన్‌కం రూ. 45 వేలు చేయడం ప్రభుత్వ లక్ష్యంగా కలెక్టర్ చెప్పారు. సామాజిక, భౌతిక, మౌలిక సదుపాయల కల్పనకు ప్రభుత్వం, ప్రైవేటు, పబ్లిక్, పార్టనర్‌షిప్ పి4 మోడల్ అమలు చేయాలన్నారు. ఫిథికల్ ఫైనాన్షియల్ అమలు చేయాలన్నారు. ఫిజికల్ ఫైనార్షియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్‌లో పి 3 మోడలు అమలు చేయాలని సూచించారు. అభిలషణీయమైన జనాభా నియంత్రణ చేయాలన్నారు. విద్య, వైద్యం, భూమి కొనుగోలు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాలన్నారు. విజయ్ యాక్షన్ ప్లాన్ తయారీలో సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో అభివృద్ధి చెందడానికి వున్న అన్ని అంశాలను పరిగణలోనికి తీసుకుని ఐదేళ్లలో లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలన్నారు. వికసిత్ ఆంధ్ర 2047లో భాగంగా సెప్టెంబరు 10 నుంచి 14వ తేది వరకు అన్ని పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు, 10 నుంచి 15వ తేది వరకు ప్రజలకు వికసిత్ ఆంధ్ర 2047 కార్యక్రమంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఐదేళ్ల పాటు అమలు చేయనున్న ప్రణాళికల తయారీలో ప్రభుత్వ శాఖల విభాగాధిపతుల నుంచి ఫీల్డ్ స్థాయి అధికారుల వరకు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రకటించిన వికసిత్ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంగా ప్రణాళికబద్ధంగా పనిచేయాలని సూచించారు. తొలుత వికసిత్ ఆంధ్ర 2047 కార్యక్రమం లక్ష్యాలను, నిర్వహించాల్సిన విధులను చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సాలెంరాజు అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇవో కన్నమ నాయుడు, డిఆర్‌డిఎ పీడి సాంబశివారెడ్డి, డిపివో సుస్మిత, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, నుడా వీసీ బాపిరెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, డ్వామా పిడి శ్రీనివాసులు, మత్స్యశాఖ జెడి నాగేశ్వర రావు, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో శీనానాయక్‌ను సత్కరించిన సక్షం ప్రతినిధులు



**కావలి, ఆగస్టు 16 ప్రభాతవార్త** రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేతుల మీదుగా స్వాతంత్ర దినోత్సవ పురస్కారాన్ని అందుకున్న కావలి ఆర్డీవో శీనానాయక్‌ను శుక్రవారం సక్షం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సక్షం రాష్ట్ర సంఘటన కార్యదర్శి కృష్ణమోహన్, జిల్లా అధ్యక్షుడు రంగయ్య, ఉపాధ్యక్షుడు డాక్టర్ కె.మాధవరెడ్డి, సభ్యులు తిరుప తిస్వామి, మంగళగిరి వేణుగోపాలరావు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాకారపు రవిప్రకాష్, బి.ఎస్.ప్రసాద్‌లు పాల్గొని మాట్లాడారు. సక్షం జాతీయ స్థాయిలో దివ్యాంగుల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. అనంతరం ఆర్డీవో శీనానాయక్ మాట్లాడారు. కావలి పట్టణంలో వున్న దివ్యాంగులకు ప్రభుత్వ పరంగా లభించే పథకాలు వివరాలు తెలిపి వాటిని అందుబాటులోకి వచ్చేందుకు సహకరించమని కోరారు.